# ప్రజాసూక్తం

## తెలుగు సామెతల సంకలనం



యువభారతి

# ప్రజా సూక్తం

## తెలుగు సామెతల సంకలనం

*ప్రచురణ:*

*రిజిష్టర్డ్ నెం. 1/16*

**యువభారతి**

**సాహితీ సాంస్కృతిక సంస్థ**

**5 కింగ్స్‌వే. సికిందరాబాదు - 3**

**PRAJASUKTHAM**
A COLLECTION OF TELUGU SAYINGS

**యువభారతి**

ప్రచురణ : 19.
ప్రథమ ముద్రణ : 3,200 ప్రతులు.
డిశంబరు 2, 1973.
ద్వితీయ ముద్రణ : 5,200 ప్రతులు.
డిశంబరు 25, 1973.
మూడవ ముద్రణ : 5,200 ప్రతులు.
24, మార్చి 1974 ఆనంద ఉగాది.
నాల్గవ ముద్రణ : 2000 ప్రతులు
15, జనవరి 1982
ఐదవ ముద్రణ : 2000 ప్రతులు
అక్టోబరు, 2011

ముద్రణ :
కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, ఎపిహెచ్‌బి 40, విద్యానగర్, హైదరాబాద్-44
ఫోన్ : 2761 8261

ప్రతులకు :
**యువభారతి**
5, కింగ్స్‌వే, సికిందరాబాద్ - 500 003.
లేదా
**యువ భారతి కార్యాలయం**
ఆంధ్ర సారస్వత పరిషత్ భవనములు
తిలక్‌రోడ్, హైదరాబాద్ - 500 001.

**వెల : 80**

paper used for the publication of these Books was
made available by Govt of India at concessional
rates-Yuvabnarathi is grateful.

# ప్ర జా సూ క్తం

## తెలుగు సామెతలు

### అ

అంకెలేనికోతి లంకంతా చెఱచిందట.

అంగట్లో అరువు: తలమీద బరువు !

అంగట్లో ఎక్కువైతే ముంగిట్లోకి వస్తుంది.

అంగట్లో బెల్లానికి గుళ్లోలింగానికి నైవేద్యం.

అంచుడాబేకాని, పంచెడాబులేదు.

అంటే ఆరడి అవుతుంది, అనకుంటే అలుసవుతుంది.

అండలుంటే కొండలు దాటవచ్చు.

అంత ఉరిమీ ఇంతేనా కురిసేది ?

&ంతా తెలిసినవాడులేడు, ఏమీ తెలియనివాడూ లేడు.

అనిత్యనిష్ఠురంకన్నా ఆదినిష్టురం మేలు.

అందం చిందినట్లు నాగరికత నష్టమైనట్లు.

అందముంటె ఆయెనా ? అదృష్టము ఉండవద్దా ?

అందని మానిపండ్లకు అఱ్ఱులు సాచినట్లు.

అందరికి శకునం చెప్పేబల్లి, తానుపోయి కుడితిలో పడ్డట్టు.

అందరికి అన్నంపెట్టేవాడు రైతే !

అందరినీ మెప్పించడం అలవిగానిపని.

అందరూ అందలమెక్కితే, మోసేవారెవరు ?

అందానికి పెట్టినసొమ్ము ఆపదకు అడ్డంవస్తుంది.

అంబలి తాగేవాడికి మీసాలెగబెట్టేవాడొకడు.

"అ ఆ"లు రావు, అగ్రతాంబూలం మాత్రం కావాల !

అకటా వికటపురాజుకు అవివేకి ప్రధాని, చాదస్తపు పరివారము.

అక్క చెల్లెళ్ళకు అన్నంపెట్టి లెక్క వ్రాసినట్లు.

అక్కఱకు ఒదవని అర్థమెందుకు ? అక్కరకురాని చుట్టమెందుకు ?

అక్కఱకు వచ్చినవాడే అయినవాడు.

అగ్గిచూపితే వెన్న అడక్కుండా కరుగుతుంది.

అగ్గువ అయితే అంగడికి వస్తుంది.

అగ్గువ అయితే అందరూ కొంటారు.

అగ్రహారంపోతే పోయిందికాని, ఆక్టుఅంతా బాగా తెలిసింది.

అచ్చివచ్చిన భూమి అడుగడేచాలు.

అటుకులు బొక్కేనోరు, ఆడిపోసుకునే నోరు ఊరుకోవు.

అడక్కుండా చెప్పులిచ్చాడు, అడిగితే గుఱ్ఱమిస్తాడని అనుకొన్నట్లు.

అడవిపంది చేను మేసిపోతే, ఊరపంది చెవులు కోసినట్లు.

అడవిని గాచిన వెన్నెల, ముదిమిని చేసిన పెండ్లి.

అడిగితే చిరాకు, అడుగకపోతే పరాకు.

అడిగినట్లు ఇస్తే కడిగినట్లుపోతుంది.

అడిగేవాడికి చెప్పేవాడు లోకువ.

అడియాస, పొడియాస దుఃఖానికి కారణం.

అడుక్కొని తినేవాళ్ళకు అరవై ఊళ్ళు.

అడుగు తప్పితే పిడుగు తప్పుతుంది.

అడుగున ఎరువుకొద్దీ పైన బంగారం.

అడుసు త్రొక్కనేల? కాలు కడుగనేల ?

అడ్డబొడ్డువాడు నిలువుబొట్టువాడు తగవులాడి, సత్రం తగుల బెట్టినట్లు,

అడ్డాలనాడు బిడ్డలుగాని, గడ్డాలవాడు బిడ్డలా?

అతికించిన కోరమీసం అట్టే నిలుస్తుందా ?

అతిరహస్యం బట్టబయలు.

అతుకులబొంత గతుకులబాట.

అత్తకాలం కొన్నాళ్ళు, కోడిలికాలం కొన్నాళ్ళు.

అత్తకూడా ఒక ఇంటి కోడలే.

అత్త చేసిన పనికి ఆరళ్ళు లేవు.

అత్తలేని కోడలుత్తమురాలు, కోడలు లేనత్త గుణవంతురాలు.

అత్తసొమ్ము అల్లుడికి ధారవోసినట్లు.

అదను ఎఱిగి సేద్యం, పదును ఎఱిగి పైరు.

అదిగో పులి అంటే ఇదిగోతోక అన్నట్లు.

అదునుచూచి పొదలో చల్లినా పండుతుంది.

అదృష్టం పండితే, ఆరు నూరవుతాయి.

అదృష్టం అందలమెక్కిస్తానంటే, బుద్ధి బురదలోకి లాక్కెళ్ళిందట.

అదే ఊరైతే కోళ్ళు కూయవా?

అర్ధర్ధ అనేవాడికి అర్థరూపాయి, మొద్దుకొట్టేవానికి పెద్దదుడ్డు.

అద్దెకు వచ్చిన గుఱ్ఱాలు అగడ్తలు దాటుతవా ?

అధికారికి చెవులుంటాయిగాని, కళ్ళుండవు.

అనగా అనగా రాగం, తినగా తినగా రోగం.

అనిపించుకోవలెనా అత్తగారు ? అన్నట్లు.

అనిత్యాని శరీరాణి, అనిదటిసొమ్ము మనకేరాని.

అనుభవమే శాస్త్రం. మాటలే మంత్రాలు.

అనువుగానిచోట అధికులమనరాదు.

అన్నం వుడికిందో లేదో, అంతా పట్టి చూడనక్కరలేదు.

అననదీక్షయేకాని, అక్షరదీక్షలేదు.

అన్నదేవర సన్నగిస్తే, అన్నీ అణుగుతవి.

అన్నము అరఘడియలో అరుగుతుంది, ఆదరణ శాశ్వతంగా ఉంటుంది.

అన్నవారుబాగున్నారు, పడినవారుబాగున్నారు, నడుమఉన్నవారే నలిగిచచ్చారు.

అన్నీ అమర్చిన తరువాత అత్తగారు వేలుపెట్టినట్లు.

అన్నీ ఉన్న విస్తరి అణగిమణగి ఉంటుంది. ఏమీలేని విస్తరి ఎగిరెగిరిపడుతుంది.

అన్నీ తెలిసినమ్మ అమావాస్యనాడుచస్తే, ఏమీతెలియనమ్మ ఏకాదశినాడుచచ్చింది.

అన్నీ పండించిన రైతుకు అన్నమే కరువు.

అన్నేసి చూడు, నన్నేసి చూడు.

అన్యాయపు ఊరిలో ఆలూమొగుడికే అంకు.

అన్యాయపు సంపాదన అసడ్డాలంగా పోతుంది.

అప్పటి కోపము అన్యాయమెరుగదు.

అప్పళాచారివారి సన్నిధిలో అపశబ్దాలకు భయంలేదు.

అప్పు ఇచ్చినవాడు బాగు కోరును, తీసుకున్నవాడు చెడుగోరును

అప్ప ఉబ్బి చచ్చింది. బావ ఎండి చచ్చాడు.

అప్పుచేసి కొప్పుచీర్చిందట.

అప్పచేసి చెడును. చెట్టెక్కి చేయి విడిచి చెడును.

అప్పుచేసి పప్పుకూడు.

అప్పులేనిదే ఒక ఐశ్వర్యం

అప్పుతీర్చి అంగట్లో కాపురం చేయాలి.

అప్పులున్న వాడివెంట, చెప్పులున్న వాడివెంట పోరాదు.

అబద్దం చెబితే, నిజం చెప్పేవాడికంట్లో కారం కొట్టినట్లుండాలి.

అబద్ధం చెపుతావేమిరా ? వేన్నీళ్ళబిందెలో ఏడు కొరమీన్లు ఉంటే.

అబద్ధాల పంచాంగానికి అరవై ఘడియలు త్యాజ్యం.

అమ్మ తా పెట్టాపెట్టదు 'అడుక్కు తినానివ్వదు.

అమ్మయినా అడగందే పెట్టదు.

అమ్మా నీ అల్లుడు వచ్చాడంటే, నన్నేమి చేస్తాడమ్మా నిన్నే తీసికెల్తాడన్నట్లు.

అమరము నెమరుకువస్తే కావ్యాలెందుకు కాల్చనా?

అమ్మాయి పుట్టింది అంటే, ఆయువు సగం కుంగింది అన్నమాటే !

అయ్య సామెల్ల ఇంట్లోనే !

అయినవారు లోతుకుతీస్తే, కానివారు మిట్టకు తీస్తారు.

అయిపోయిన పెళ్ళికి మేళం ఎందుకు?

అరచేతిలో ఉసిరికాయవలె.

అరఘడియ భోగం, ఆరునెలల రోగం.

అరగదీసిన గంధపుచెక్కకు వాసన తగ్గునా ?

అరగని కూడు, జరగని మాట.

అరటాకుమీద ముల్లుపడ్డా, ముల్లుమీద అరటాకుపడ్డా అరటాకుకే ముప్పు.

అరటిచెట్లు రెండుసార్లు గెలవేయునా ?

అరవై ఆరు పిండివంటలూ ఆవు చంటిలోనే ఉన్నాయి.

అరవై ఊళ్ళకు అమలుదారు అలికి దాసుడు.

అరవై ఏండ్లు నిండినవాణ్ణి ఆలోచన అడక్కు, ఇరవై ఏండ్లు నిండనివానకి పెత్తనమీయకు.

అరుంధతీ గిరుందతీ కనపడుటలేదు కాని, ఆరువందలు అప్పుమాత్రం కనపడుతున్నది.

అర్ధబలం కంటె అంగబలం ఎక్కువ.

అర్ధరాత్రి అంకమ్మ శివాలన్నట్లు.

అర్జీలకు పనులుకావు, అశీర్వచనాలకు బిడ్డలు పుట్టరు.

అలకాపురం కొల్లగొట్టినా అదృష్టహీనుడికేమి దక్కదు.
అల్పవిద్వాంసుడు అక్షేపణకు పెద్ద
అలవి మీరితే అదృష్టమైనా విషమే.
అలికినయింట ఒలికినా అందమే.
అల్పుడికి ఐశ్వర్యం వస్తే, అర్ధరాత్రి గొడుగు పట్టమన్నాడట.
అల్లమంటే తెలియదా బెల్లంమాదిరి పుల్లగా ఉంటుంది అన్నాడట.
అల్లుడికి చేసినపప్పు, అథిదికికూడ పనికివచ్చినట్లు.
అవ్వాకావాలి : బువ్వాకావాలి :
అశ్వర్థ ప్రదక్షిణం చేసి, కడుపుపట్టి చూచుకున్నట్లు.
అసలే కోతి, దానికితోడు కల్లుతాగింది, ఆపైన నిప్పులు తొక్కింది.
అస్తామానం అరిచేపిల్లి ఎలుకల పట్టలేదు.

## ఆ

ఆకలి అయినవాడు ధర చెడకొడతాడు.
ఆకలి ఎక్కువని రెండు చేతులతో తిన్నట్లు.
ఆకలిగొన్న కరణము పాతకవిలె తీశాడట.
ఆకలి రుచి ఎరుగదు, వలపు సిగ్గెరుగదు.
ఆకలికొన్న వానికి ఆనుమ్టుప్పుశ్లోకాలతో కడుపు నిండుతుందా?
ఆకారం చూసి ఆశపడ్డానేగాని, అయ్యకు అందులో పసలేదు.
ఆకారపుష్టిః నై వేద్యనష్టి.
ఆ గొడ్డు మంచిదయితే, ఆ ఊళ్ళోనే అమ్ముడుపోతుంది.
ఆచార్యుడికి ద్రోహం చేసినా, ఆత్మకు ద్రోహం చేసికోరాదు.
ఆడదాని బ్రతుకు అరటాకు వంటిది.

# End of Preview.

# Rest of the book can be read @

**http://kinige.com/book/Praja+Sooktam**

* * *